విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 23, జూన్ 2023

పేద ప్రజలకు ఇళ్ల స్థలాలివ్వడంలో నిర్లక్ష్యం

విశాలాంధ్ర - నంద్యాల : కొత్తపల్లె మండల కేంద్రంలోని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలివ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు ఆరోపించారు. స్థానిక గ్రామ పేద ప్రజలతో గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిని జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి ఎమ్మార్వో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలివ్వడంలో పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయంలో కొత్తపల్లె గ్రామంలో పేద ప్రజలకు పట్టాలివ్వడం జరిగిందని కానీ అప్పటినుంచి ఇప్పటివరకు వారికి ఇళ్ళ స్థలాలు చూపించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కాబట్టి తక్షణమే జిల్లా అధికారులు స్పందించి స్థలాలను చూపించి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కొత్తపల్లి మండల నూతన కమిటీ 15 మందితో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతన కమిటి కార్యదర్శిగా మాణిక్యమ్మ, అధ్యక్షులుగా శ్రీనివాసులు, కమిటీ సభ్యులుగా శేఖర్, కమలమ్మ, సారధి, బాలాజీ, మహేష్, నాగమ్మ, రాధ, శశి, జాకీర్ భాష, మరియమ్మ జమ్ములమ్మలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పాములపాడు మండల కార్యదర్శి ప్రతాప్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తేజ, పుల్లయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-డోన్ : పట్టణంలోని శ్రీరామ నగర్ లో రాత్రి కురిసిన భారీ వర్షాల కు రోడ్లన్నీ జలమయం అయి ఇండ్ల లో నీరు చేరిన నీటిని సీపీఐ బృందం గురువారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు 16వ వార్డు కౌన్సిలర్ పి సుంకయ్య, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మో ట రాముడు, సీపీఐ పట్టణ కార్యదర్శి బి నారాయణ మాట్లాడుతూ రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లన్నీ నాశనమైనాయని అక్కడక్కడ ఇంటి నిర్మాణాలు కూడా కుప్పకూలిపోయినాయన్నారు.డోను పట్టణంలోని శ్రీరామనగరంలో కాలనీ ప్రజలు ఇంటి పన్ను, కోళాయి పన్ను చెల్లిస్తున్న కూడా వారికి ఎందుకు సీసీ రోడ్లు ఏర్పాటు చేయలేదని అగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపాలిటీ అధికారులు ,మున్సిపల్ చైర్మన్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఇంటిలోకి నీరు చేరి ప్రజలంతా అల్లాడుతున్నారని, మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకున్న పాపన పోలేదన్నారు.,మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ కే పరిమితం కాకుండా శ్రీరామ నగర్ లో తక్షణమే పరిశీలించాలని సూచించారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు.లేకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరినీ ఏకం చేసి మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం ఏఐటీయూసీ అధ్యక్షులు పుల్లయ్య, శ్రీరామ నగర శాఖ కార్యదర్శి బాల మద్దయ్య, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారు జాము వరకు బారీ వర్షం కురిసింది.మండల వ్యాప్తంగా 5.4 సెం.మీల వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది జూన్ నెల వచ్చిన అధిక ఉష్ణోగ్రత ఉండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడి పోయారు.గత రాత్రి కురిసిన భారీ వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.ఆధిక ఉష్ణోగ్రతలకు నెర్రలు వారిన పొలాలు ఒక్కసారిగా పదునెక్కాయి.పొలాల్లో నీరు నిలిచింది.భారీ వర్షానికి భవనాసి,వక్కిలేరు లలో నీరు ప్రవహిస్తోంది.

27న మాలల ఆత్మీయ సదస్సు

విశాలాంధ్ర -బేతంచెర్ల రూరల్ : ఈ నెల 27 వ తేదీన జరిగే టీడీపీ మాలల ఆత్మీయ సదస్సుకు మాలలు తరలిరావాలని రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు రూబెన్ లు పిలుపునిచ్చారు.గురువారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల సామాజిక వర్గాన్ని రోజు రోజుకు అనగదొక్కడమే కాకుండా,వికృత శ్రేష్ఠలతో ప్రభుత్వం అహంకారం మితిమీరిపోయిందని,ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను ప్రక్కదారి పట్టిస్తూ,మాలల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ వ్యవహరిస్తున్న ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు హాజరు కానున్నారని,మాలల ఆత్మ గౌరవం టీడీపీ తోనే సాధ్యమని, కావున ఈ సమావేశానికి మాలలు తరలిరావాలని పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో యంబాయి శివ,శ్రీ పతి నాగరాజు, కోట్ల గోరంట్ల, కానాల రామంజి, పాల్గొన్నారు.

సిఐ ను కలిసిన సుబ్బరాయుడు బ్రదర్స్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ కు నూతన సీఐ గా వచ్చిన రమేష్ బాబును పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ సంఘం తరఫున ఫోటోగ్రాఫర్ సుబ్బరాయుడు సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ బాబుకు పూలమాల వేసి ఆయనకు చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

పదవి బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్దారు జి. ఉమారాణిని ఆత్మకూరు కృషి పండ్ల తోట రైతు సేవా సంఘం అధ్యక్షుడు, ఆత్మకూరు అర్బన్ రైతు భరోసా కేంద్ర చైర్మన్ షేక్ బైరాపురం మహబూబ్ బాషా మండలంలోని రైతులు తహసీల్దార్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. వీరి వెంట బెజ్జం నబి సాహెబ్, అబ్దుల్ రసూల్, దుబ్బలింగమూర్తి మోమిన్ మునీర్, జమాల్ ఖాన్ బాబు, రైతులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఖరీఫ్ పంటల సాగు

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఈసారి కూడా రైతులు కోటి ఆశలతో పంటలు సాగు చేసేందుకు సన్నద్ధమయ్యారు. మండలంలో బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారుజాము వరకు 67.6 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కుందూనది తీరం వెంట ప్రతి ఏడాది 950 హెక్టార్లలో వరి పంట సాగయ్యేది. వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు కొందరు రైతులు ఆసక్తి చూపుతున్నారు. మాయలూరు, ఉయ్యాలవాడ, ఇంజెడు, హరివరం, పెద్దయమ్మనూరు, తదితర గ్రామాల్లో మొక్కజొన్న సాగు చేసే పనుల్లో రైతులు, వ్యవసాయ కూలీలు నిమగ్నమయ్యారు. మార్కెట్లో క్వింటా రూ.2200లు ధర ఉండడంతో పాటు రెండు లేక మూడు తడుల నీటితో పంట దిగుబడులు చేతికి వస్తాయని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది రుతుపవనాల రాక ఆలస్యమైనప్పటికీ నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఈ ఏడాది ఖరీఫ్ కలిసి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

లీకేజీ సమస్యకు మరమ్మత్తులు

విశాలాంధ్ర - అవుకు : అవుకు జలాశయం సేమ్ స్పిల్ వేగ లీకేజీ సమస్యకు మరమ్మత్తుల పనులు ప్రారంభమయ్యాయి అని ఎస్సార్ బీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పిల్ వే గేట్లలోని ఆరు గేట్లకు గాను మరమ్మత్తుల పనులను హైదరాబాద్ కు చెందిన స్వప్న ప్రాజెక్ట్ వారు రెండు కోట్ల రూపాయలకు టెండర్ దక్కించుకున్నారని అన్నారు. అందులో భాగంగా రోప్, పుల్లిస్, మోటర్లు, గ్యాం ట్రీ మూమెంట్, స్టాప్ లాక్ గేట్లు వంటి వాటి మరమ్మతులు చేపట్టను న్నట్లు తెలిపారు. వీటి మరమ్మతుల కోసం రెండవ గేటును అడుగు మేర ఎత్తి నీటిని విడుదల చేసి ట్రైలర్ చేశామని అన్నారు. నీరు ఎక్కువగా వస్తోందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న స్పిల్ వే గేట్ల మరమ్మత్తులు పనులు ప్రారంభం కావడంతో ఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. డి ఈ బాబ్జి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కాంతారావు నాయక్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆకస్మికంగా ఆత్మకూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు హెల్త్ వెల్నెస్ సెంటర్ కురుకుంద నందు జిల్లా పరిషత్ హై స్కూల్ కురుకుంద అంగన్వాడి సెంటర్ కురుకుంద లను ఆకస్మిక తనిఖీలు డాక్టర్ వెంకటరమణ నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేశారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులకు అందుబాటులో గల పరీక్షలను మందులను,ఎన్ సి డి ,సిడి పేషెంట్స్ ను అడిగి వైద్యులు డాక్టర్ మహబూబ్ బేగ్ మెడికల్ ఆఫీసర్ యూపీఎస్సీ ఆత్మకూరు వారిని అడిగి తెలుసుకున్నారు .కురుకుంద జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పిల్లలకు రక్తహీనత పరీక్షలను వారికి ఐరన్ టాబ్లెట్లు అల్బెండజోల్ మాత్రలు సరైన సమయాలకు ఇస్తున్నారా వారికి అందవలసిన అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించాలని అక్కడ పనిచేయుచున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరియుఆరోగ్య కార్యకర్త రత్నమ్మ మరియు ఆశా కార్యకర్త లకు తెలిపారు .కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు. వైద్యులు డాక్టర్ దీప ,నాగవేణి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్ ,మెడికల్ ఆఫీసర్ని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తో పాటు, డాక్టర్ కాంతారావు నాయక్ ,ప్రోగ్రాం పాల్గొన్నారు. కల్లూరి పెద్ద మస్తానయ్య ,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ బి యూనిట్ ఆత్మకూర్ వారు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాలకు అడ్డుకట్ట ఎర్రజెండా

సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర - రుద్రవరం : కేంద్ర రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అడ్డుకట్టగా ఉన్న అరాచక ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేయడం ఒక్క ఎర్రజెండా తోనే సాధ్యమని నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. గురువారం మండలంలోని ఆలమూరు గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనగారిన ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అదో పాతాళానికి తొక్కడం నేడు మనము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇవాళ మండలంలోని అనేక గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను న్యాయబద్ధంగా పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. గ్రామాలలో వ్యవసాయ రైతుల సమస్యలు ఎన్నో ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ మీ వెంటే ఉంటూ అహర్నిశలు న్యాయబద్ధంగా పోరాటాలు చేసే పార్టీ ఎప్పటికీ మీ వెంటే భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు ఎర్రజెండాను నమ్మి ఇవాళ గ్రామంలో ఎంతోమంది యువకులు గ్రామ పెద్దలు ముందుకు వచ్చి నూతన కార్యవర్గ గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ , నాగ రాముడు, ధనుంజయుడు, రైతు సంఘం నాయకులు బాల నరసింహులు, నియోజక వర్గ కార్యదర్శి రామాచారి, మండల,గ్రామ నాయకులు వెంకటేశ్వర్లు, ఓబులేసు పాల్గొన్నారు.

బనగానపల్లె సమగ్ర అభివృద్ధి కై పోరుబాట

విశాలాంధ్ర - బనగానపల్లి: బనగానపల్లె సమగ్ర అభివృద్ధి కోసం జూలై నెలలో సీపీఐ ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య పిలుపునిచ్చారు.గురువారం కార్యాలయంలో పాత్రికేయులతో రంగానా యుడు మాట్లాడుతూ సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బనగానపల్లె సమగ్రాభివృద్ధి కోసం స్థానికంగా ఉన్నటువంటి పరిశ్రమలలో నియోజక వర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కొన్ని గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని ,కొలిమిగుండ్ల మండలంలో సాగునీరు అందించాలని, రైతన్నకు గిట్టుబాటు ధర కల్పించా లని,నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని, నాపరాయి వ్యాపారులకు రాయల్టీ బిల్లుల ధరలను తగ్గించి ఉపశమనం కల్పించాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని,జులై నెలలో జరిగే ఉద్యమా లను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బాలకృష్ణ, గిరిజన జిల్లా అధ్యక్షులు కాలింగ రాముడు, సమాఖ్య రైతు సంఘం నాయకులు ఇమాములు, హుస్సేనీ, సుబ్బయ్య, పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభ సాటి

విశాలాంధ్ర - అవుకు : ప్రస్తుత పరిస్థితులలో రైతులకు ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభసాటి అని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు అధికారి నరేంద్ర రెడ్డి అన్నారు. మండలంలోని సింగనపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ సిబ్బందికి, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వెయ్యబోవు పంటల మీద అనగా వరి, మొక్కజొన్న, మిరప పంటలపై ప్రకృతి వ్యవసాయ మీద అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామంలో అందుబాటులో ఉంటూ తమ సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇతర రైతులకు కూడా ప్రకృతి వ్యవసాయం చేసే వైపు అవగాహన మరియు శిక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ భాష, రైతుల పాల్గొన్నారు.

మట్టి నమూనాలు సేకరించాలి... వ్యవసాయ సహాయకులు మట్టి నమూనాలను తప్పకుండా సేకరించాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అన్నారు. గురువారం మండలంలోని సంఘ పట్నం, రామాపురం 1, రామాపురం 2 రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతు భరోసా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి వ్యవసాయ సహాయకులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేసుకోవాలని అన్నారు. మట్టి నమూనా పరీక్షకుగాను ప్రతి రైతు భరోసా కేంద్రం నుండి 25 చొప్పున మట్టి నమూనాలను సేకరించి టెస్టింగ్ కోసం ల్యాబ్ కు పంపాలని అన్నారు. పిఎం కిసాన్ ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భాగ్యవతి, నరసింహ, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల వల్లే చిన్నబాబు ఆత్మహత్య

విశాలాంధ్ర - నంద్యాల : పోలీసులు, వైసీపీ నాయకుల వేధింపుల వల్లే చిన్నబాబు ఆత్మహత్య చేసుకున్నాడని టీడీపీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫీరోజ్ లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో క్రైమ్ రేటు పెరగడానికి వైసీపీ నాయకులు ప్రధాన కారణమని, వైసీపీ నాయకులకు పోలీసులు తొత్తులుగా మారడం వల్లే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎదురైందని ఆరోపించారు. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న చిన్నబాబు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే భూమా,ఫిరోజ్ లు పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆటో డ్రైవర్ అబ్దుల్ సలాం కుటుంబాన్ని పోలీసులు వేధించడం వల్లే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. అదే సంఘటన పునరావృతమైందని చిన్నబాబు ఆత్మహత్య చేసుకోవడానికి పోలీసుల వేధింపులే కారణమన్నారు. చినబాబు కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించకపోతే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయం తనిఖీ

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్టర్ వి.చెన్నకేశవరెడ్డి గురువారం తనిఖీ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి క్రయ, విక్రయ దస్తావేజులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నామని అన్నారు.సబ్ రిజిస్టర్ హాజీ మియా, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆఫీస్ అపార్ట్మెంట్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర - పాణ్యం : మహిళలు పొదుపు రుణాలతో ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని ఏపీఎం ప్రసాద్ అన్నారు. మండల పొదుపు కార్యాలయం నందు ఏపీఎం ప్రసాద్ ఆధ్వర్యంలో మండల సమాఖ్య సమావేశం గురువారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘం సమావేశం లు ప్రతి నెల క్రమం తప్పకుండ జరుపుకోవాలి. అంతేగాకుండా ప్రతి చిన్న సంఘం సమావేశం లు కూడా సక్రమంగా జరగాలి..మరియు జగనన్న తోడు ద్వారా గ్రామాల్లో చిన్న చిన్న వ్యాపారం చేసుకునే మహిళలను గుర్తించి వారికి లోన్స్ ఇప్పించాలి. మహిళలు తీసుకున్న అప్పుల ద్వారా జీవనోపాదులు ఏర్పాటు చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించలి.. ఉమెన్ లెడ్ ఎంటర్ప్రెనెస్ క్రింద ప్రతిగ్రామ సంఘం నుండి కనీసం ఇద్దరు లబ్ధిదారులను గుర్తించాలి. మరియు ఉన్నతి ద్వారా సభ్య లకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది. ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మల్లెవేముల గ్రామంలోని సచివాలయాన్ని ఎంపీడీవో మహబూబ్ దౌలా గురువారం తనిఖీ చేశారు. సచివాలయంలోని పలు దస్త్రాలను పరిశీలించారు. అనంతరం సర్పంచ్ సరోజమ్మ అధ్యక్షుతన సచివాలయ సిబ్బంది. వాలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం లో ఇన్చార్జ్ ఈఓఆర్డి సుదర్శన్ రావు,పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసులు నమోదు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాలో పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై జిల్లా ఎస్పీ తీసుకునే చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని,మే నెలలో జరిగిన దాడులలో సుమారు 950 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ సుమారు 11 లక్షల 38000 ఉంటుందని జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వారిపై 20 కేసులు నమోదు చేశామని, 14 వాహనాలు సీజ్, 54 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.జిల్లా మొత్తం మీద పోలీస్, విజిలెన్స్, రెవిన్యూ శాఖలన్నీ కలిసి 360 కేసులు నమోదు చేసి 926 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో 50,252 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేశామని, అక్రమ రవాణా చేస్తున్న 325 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని 4వ సచివాలయంలో గురువారం నూతన ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ఈ ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీఓ మహబూబ్దౌలా,ఇన్చార్జ్ ఈఓఆర్డి సుదర్శన్ రావులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడీఓ మాట్లాడుతూ స్థానిక సచివాలయంలో కార్యాలయ పనివేళలో ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.కొత్త ఆధార్ కార్డు,ఆధార్లో పేర్ల మార్పులు,చేర్పులు,తదితర సేవలకై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడీఓ కోరారు.కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి మనోజ్, డిఏ కిరణ్,జిఎంఎస్కె శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైకాపాలో చేరిన మైనార్టీ నాయకుడు

విశాలాంధ్ర - నంద్యాల : సీనియర్ ముస్లిం మైనార్టీ నాయకుడు జీఎం గౌస్ తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం పట్టణంలోని శోభా కాన్ఫిరెన్స్ హాల్ నందు ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్రెడ్డి సమక్షంలో జీఎం గౌస్ తన అనుచరులతో అట్టహాసంగా వైకాపాలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఇషాక్ బాష, చైర్ పర్సన్ మాబున్నీసా, ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ స్టేట్ ప్రెసిడెంట్ మౌలానా అబ్దుల్ ఖదీర్, జమీయతుల్ ఉలేమా స్టేట్ ప్రసిడెంట్ మౌలానా ఇలియాస్, ముస్లిం మైనార్టీ నాయకులు గన్నీకరీం, పార్థుడు పాల్గొన్నారు. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీని వీడి స్వచ్ఛందంగా వైఎస్సార్ పార్టీలోకి జీఎం గౌస్ రావడం సంతోషంగా ఉందన్నారు.నంద్యాల చరిత్రలో మొట్టమొదటిగా మైనార్టీ నాయకుడైన ఇషాక్ బాషకు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గా పదవిని కల్పించామని, ప్రప్రథమంగా ముస్లిం మైనార్టీ మహిళ షేక్ మాబున్నీసాకు మున్సిపల్ చైర్పర్సన్ కల్పించిన ఘనత తమదేన్నారు.తమ ఊపిరి ఉన్నంతవరకు నంద్యాల ప్రజలకు సేవలందిస్తామన్నారు. జీఎం గౌస్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనార్టీలకు తగిన ప్రాధాన్యత, పదవులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరిగాయన్నారు. శిల్పా కుటుంబం ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటూ అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అవినీతి అధికారి ఉసెనయ్య బదిలీ

విశాలాంధ్ర - నంద్యాల : ఎఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగానే అవినీతి అధికారి ఉసెనయ్య బదిలీ అయ్యారని ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధనుంజయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఇంచార్జ్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా విధులు నిర్వహించిన ఉసెనయ్య ప్రతినెలా బిల్లులు చేయాలంటే లంచాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగా అతన్ని నంద్యాల నుండి చిత్తూరు జిల్లాకు బదిలీ చేయడం జరిగిందన్నారు. కావున అవినీతి ఉసెనయ్యపై సమగ్ర విచారణ చేపట్టి అతనిని శాశ్వతంగా ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించేంతవరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఏర్రిస్వామి, పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్, నాయకులు స్వామి కుమార్, లోకేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచుకోవాలి

విశాలాంధ్ర-డోన్ : విద్యార్థులు సింగల్ మేజర్ సబ్జెక్టులో ఉన్న

నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి ఆనందరావు అన్నారు. గురువారం డోన్ పట్టణంలో జాతీయ విద్యా విధానం లో భాగంగా 2023-24 లో ప్రవేశపెట్టిన సింగల్ మేజర్ సబ్జెక్టు పై డోన్, ప్యాపిలి, బేతంచెర్ల డిగ్రీ,ఇంటర్ కళాశాల అధ్యాపకుల చేత అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థులు ఎంచుకున్న సబ్జెక్టులో విద్యను అభ్యసించవచ్చ న్నారు.ఫలితంగా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చ న్నారు.భవిష్యత్తులో పరిశోధనలు చేయడానికి ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు అనుకున్న లక్ష్యాన్ని లక్ష్యాలను చేరుకోవాలంటే యొక్క ఎక్కువ శ్రమ పడాల్సి ఉంటుందన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి మాట్లాడుతూ విద్యార్థులు ఆశయాలకు అనుగుణంగా చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం ఉపకులపతి ఆనందరావును సన్మానించారు.కో ఆర్డినేటర్ స్వరూప రాణి,అధ్యాప కులు లోకరాజు, లలిత కుమారి,కృష్ణ వేణి,అరుణ జ్యోతి, రామకృష్ణుడు, రామన్న,పాపారావు, ప్రతాప్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: మండల పరిధిలోని బానుముక్కల టర్నింగ్ వద్దు రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందిబుధవారం ఆటో

బైక్ ఢీ కొనడంతో బైక్ పై వెళు తున్న ఎర్ర గూడూరు కు చెందిన విజయ్ కుమార్ అతని భార్య తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో వ్యక్తి కాలు విరిగి తీవ్ర రక్త స్రావం కావడంతో హుటాహుటిన ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించండి

విశాలాంధ్ర - బనగానపల్లి: మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక

అంశాలలో అవకాశాలు కల్పించాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటిన ఇంకా దేశంలో మహిళలపై దాడులు హింసలు లైంగిక వేధింపులతోపాటు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అందుకోసమని మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక అంశాల్లో అవకాశం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లి నియోజకవర్గ మహిళా సమైక్య నాయకురాలు వెంకటలక్ష్మి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

రక్త నమూనా పరీక్షలపై అవగాహన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని జి.జంబులదిన్నే గ్రామంలో కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు రక్త నమూన పరీక్ష పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మొక్కలు నాటి వాటిని సంరక్షించే కార్యక్రమం చేపట్టారు.అధ్యాపకులు మాట్లాడుతూ కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామ న్నారు. కార్యదర్శి రాంబాబు, రాజశేఖర్, గౌస్,ఆళ్లగడ్డ వివేకానంద విశ్వమానవ సేవసమితి సభ్యులు శివప్రసాద్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర - నందికొట్కూర్ : పట్టణానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు రఫీ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు ఎక్కల దేవి చంద్రమౌళి గురువారం మృతుని ఇంటికి వెళ్లి రఫీ భౌతిక గాయని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రఫీ మృతి పట్టణంలో వైసీపీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో వైసీపీ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. వీరితోపాటు కౌన్సిలర్ లాలూ ప్రసాద్, రాజశేఖర్ అప్ప, శాలి భాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 23, జూన్ 2023

నిష్పక్షపాతంగా కేజీబీవీ పోస్టుల ఎంపిక ప్రక్రియ

విశాలాంధ్ర -కర్నూల్ సిటీ : కేజీ బీవీ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలో ఒక సంవత్సరం కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్న బోధన సిబ్బంది పోస్టులకు పారదర్శకంగా ఎంపిక చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని జేసి చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో కేజీబీవీ లో 233 పోస్టులకు గాను 7850 దరఖాస్తులు వచ్చాయన్నారు.అందులో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ,డిఎస్సి లలో అభ్యర్థులు సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా 85మార్కులకు 1:3 ప్రకారం 634 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మిగతా 15 మార్కులకు అభ్యర్థులకు జిల్లాస్థాయిలో స్కిల్ టెస్ట్,పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. 6గు సభ్యులతో జిల్లా స్థాయి కమిటీని నియమిస్తామని,అందులో చైర్మన్ గా జేసీ, సభ్యులుగా డీఈవో సర్వ శిక్ష అభియాన్ పిఓతో పాటు ఇతరులు సభ్యులుగా ఉంటాన్నారు. కమ్యూనికేషన్స్, బిహేవియర్,కరెంట్ అఫైర్స్ పై అభ్యర్థులకు టెస్ట్ నిర్వహిస్తామన్నారు. కేజీబీవీలో ప్రస్తుతం పనిచేస్తున్న బోధన సిబ్బంది కూడా పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చుని, అలాంటి వారికి అదనంగా వెయిటేజ్ మార్కులు ఇస్తామన్నారు. ఏలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని జెసి తెలిపారు.ఈ సమావేశంలో సర్వశిక్ష అభియన్ పీడీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి, పూర్తిచేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు జిల్లాలో పెండింగ్ లో ఉన్న వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పేర్కొన్నారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఆలూరు అత్యంత వెనుకబడిన ప్రాంతమని,కరువు,కాటకాలకు నిలయం గా ఉందన్నారు.నియోజకవర్గ ప్రజలు ప్రతి సంవత్సరం సుదూర ప్రాంతాలకు వలసపోయి బ్రతుకుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. తాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలువ పై ఆధారడి ప్రజలు జీవనం చేస్తున్నారని తెలిపారు. ఆలూరు నియోజకవర్గంతో పాటు పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వేదావతి ప్రాజెక్టు నిర్మాణమే శరణమన్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తయితే ఆలూరు ,చిప్పగిరి, హాలహర్వి, హోళగుంద మండలాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు,253 గ్రామాలకు త్రాగునీరు అందించవచ్చని నిపుణులు రూపకల్పన చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1942 కోట్ల రూపాయల అంచనాతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో కాంట్రాక్టర్ 120 కోట్ల విలువ చేసే పైపులైన్ పనుల చేశారని, కానీ వారికి కేవలం 16 కోట్లు మాత్రమే ప్రభుత్వం బిల్లులు చెల్లించిందన్నారు.పనులు అర్ధాంతరంగా నిలుపుదల చేసి కాంట్రాక్టర్ వెళ్లిపోయారన్నారు. నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించడంలో పూర్తిగా విఫలం కావడంతో ప్రాజెక్టు నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వేదావతి ప్రాజెక్టు ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు సాగునీరు త్రాగునీరు అందించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అన్నారు. ఇప్పటికే ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆలూరు,చిప్పగిరి,హాలహర్వి, ఆస్పరి,దేవనకొండ మండలాల్లో ప్రజల చేత సంతకాలు సేకరించి అధికారులకు సమర్పించామని అన్నారు. వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలని, వేదావతి ప్రాజెక్టు ద్వారా ఆస్పరి మండలానికి సాగునీరు,త్రాగునీరు అందించాలని, హంద్రీనీవా ప్రాజెక్టు పందికోన రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా దేవనకొండ మండలంలో ఆయకట్టు స్థిరీకరణ పనులు పిల్ల కాలువ పనులు పూర్తి చేసి 45 వేల ఎకరాలకు సాగునీరు మండలంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలని, హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా దేవనకొండ మండలంలో ఉన్న చెరువులన్నింటిని నింపాలని, లేనివక్షంలో సీపీఐ అధ్వర్యంలో ప్రజలందరినీ ఏకం చేసి, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడితోపాటు, కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఎన్.రసూల్, ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు సి.మహేష్,డి.శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు రాము తదితరులు ఉన్నారు.

శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: కిరాయి హంతకుల చేతిలో

హత్యగావించబడిన దళిత శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. అజయ్ బాబు, డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టీ.వీరేష్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో హాతుదు శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ పట్టపగలే నడి రోడ్డుపై నిర్దాక్షిణ్యంగా శంకర్‌ను హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం శంకర్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓ బి నాగరాజు, పట్టణ కార్యదర్శి వెంకన్న ,సీపీఐ పట్టణ, మండల కార్యదర్శిలు సుదర్శన్, కల్లుబావిరాజు ,సహాయ కార్యదర్శిలు విజయ్, కుమార్ స్వామి ప్రజాసంఘాల నాయకులు టీ. వంశీ గుండు తదితరులు పాల్గొన్నారు.

కాంతులీలిన ఒలింపిక్ క్రీడా జ్యోతులు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : క్రీడా కాంతులతో గురువారం కర్నూల్ నగర కూడళ్లలో క్రీడా జ్యోతుల దేదీప్యమనంగా వెలిగాయి , కర్నూల్ లో ఒలింపిక్ డినోత్సవాని క్రీడలోకం ఘనంగా నిర్వహించారు , జిల్లా ఒలింపిక్ సంఘం జిల్లా క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ దినోత్సావం జరిగింది , కర్నూలులో లోని ఐదు కూడళ ఆయన స్టేడియూ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ , చెన్నంమ్మ సర్కిల్లో , బీటీ కాలేజీ బీ కాంప్ నుండి క్రీడా జ్యోతులను చేతపట్టుకుని నగర వీధుల గుండా పరుగు తీశారు ఒలింపిక్ చైర్మన్ కె యి ప్రభాకర్ , టి జి భారత్ , స్టేడియంలో ప్రారంభించగా , నగర మేయర్ బి వై రామయ్య , వైస్ వి మోహన్ రెడ్డి , బీటీ కాలేజి దగ్గర ప్రారంభించారు , అలాగ చెన్నామ సర్కిల్ లో యోగ సంఘం రాష్ట్ర చైర్మన్ జిల్లా ప్రైవేట్ విద్య సంస్థల అధ్యక్షుడు బి వాసుదేవయ్య , యం ఈ ఓ శ్రీనివాసులు , వన్ టౌన్ కదిలి లో సిఐ నాగ శేఖర్ ప్రరిమబించారు , ఎ పి వైస్ పి రెండోవ పాతలం లో డి వైస్ పి మహబూబ్ బాషా , ఆర్ ఐ కృష్ణ మూర్తి , ఆర్ వైస్ ఐ రామాంజనేయులు ప్రారంభించారు ఐదు కూడళ్లలో నుండి రాజవిహార్ చేరుకున్నారు అంతరం 5 జ్యోతులతో మౌర్యా ఇన్ మీదుగా స్టేడియం చేరుకున్నారు , ఈ కార్యక్రమంలో. నగర మేయర్ బీ వై రామయ్య , కర్నూల్ యం పి సంజీవ్ కుమార్ , ఒలింపిక్ చైర్మన్ కి యి ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి , పాల్గొన్నారు,, క్రీడా శాఖ సి ఈ ఓ రమణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆకర్షితులై క్రీడా సాధన చేసినప్పుడే క్రీడా పుతీర్ణత శాతం పెరిగి ఒలింపిక్ లో భారత్ కు పతకాలు వొస్తాయన్నారు , కార్యక్రమంలో ఒలింపిక్ సీఈఓ వి.విజయ కుమార్ , అధ్యక్షుడు జగదీశ్ కుమార్ , కార్యదర్శి శ్రీనివాసులు , కార్యనిర్వకాహా కార్యదర్శి పి . సునీల్ కుమార్ , ఉపాధ్యాయులు గంగాధర్ గౌడ్ , కబడ్డి రాజశేఖర్, శుభకర్ , దా శంకర్ శర్మ , శమంతక మణి , పాల్గొన్నారు , మోంటెస్సోరి , స్కేటింగ్ , విద్యార్థుల , శిల్పా చేసిన నృత్య ప్రదర్శన చూపరులకు కనువిందు చేసాయి , వారం రోజుల పాటు నిర్వహించిన క్రీడల బహుమతులను విద్యార్థుల కు అతిధులు అందజేశారు , కార్యక్రమంలో సాప్ కోఆర్డినేటర్ శ్రీనాథ్ , హాండ్ బాల్ జిల్లా కార్యదర్శి రుద్ర రెడ్డి , తెక్వండో జిల్లా కార్యదర్శి శోభన్ బాబు , వాలీ బాల్ కార్యదర్శి మోహమ్మద్ షరీఫ్ , యోగా కార్యదర్శి అవినాష్ శెట్టి , బీ కాంప్ ఫూట్ బాల్ క్లబ్ సభ్యులు పాల్ విజయ్ కుమార్ , సాఫ్ట్ బాల్ కార్యదర్శి విజయ్ కుమార్ , ఏ పి వైస్ పి పోలిసులు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు. వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - కర్నూలు : అంగన్‌వాడి వర్కర్స్‌కు 1.2.9 వర్షన్ ను

తీసివేసి పాత వర్షన్ కొనసాగించాలనీ, హెల్పర్స్ కు ప్రతినెల వర్కర్స్ వేతనంతో పాటే హెల్పెర్స్ కు వేతనాలు ఇవ్వాలనీ,జిల్లావ్యాప్తంగా పెండింగ్ బిల్లులు వైస్సార్ సంపూర్ణ పోషణ బిల్లులు, విద్యుత్ చార్జీలు,రెంట్స్,ఈవెంట్ బిల్లులు ఇవ్వాలనీ,సెంటర్లకు సరఫరా అయ్యే బాలామృతం, వైఎస్ఆర్ కిట్స్, పప్పు, ఆయిల్, పాలు అన్ని సకాలంలో సరఫరా చేయాలనీ,వర్కర్స్ ,హెల్పర్స్ కు ప్రతినెల 5వ తేదీ వేతనాలు కంపల్సరీ గా ఇవ్వాలనీ, వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఖాళీలు ఎప్పటికప్పుడు భర్తీ చేయాలనీ, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐసీడీఎస్ పీడీ ఆఫీస్ లో నే సూపర్ ఇండెంట్ కె ఉమామహేశ్వర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందనీ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ మరియూహెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, ఏఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ లు తెలిపారు.

కలుషిత నీరుతాగి 40 మంది అస్వస్థత

విశాలాంధ్ర -కర్నూలు : కలుషిత నీరు తాగి 40 అస్వస్థతకు గురైన

సంఘటన మండల కేంద్రమైన ఓర్వకల్లులో చోటుచేసుకుంది. గ్రామస్తులు వాంతులు చేసుకుంటూ ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం వచ్చారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ, ఎంపీడీఓ, తహశీల్దాలు హుటాహుటిన గ్రామానికి చేరుకొని వైద్యసేవలు అందించేందుకు కృషిచేశారు. ఈరోజు ఓర్వకల్లు లో కలుషిత నీరు తాగి 40 మంది అస్వస్తకు గురి అయి ఓర్వకల్లు మండల ఆరోగ్య ప్రాథమిక కేంద్రం లో చికిత్స పొందుతున్న వారిని పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి తదితరులు పరామర్శించారు.

మతసామరస్యాలకు అతీతంగా బక్రీద్ పండుగను జరుపుకుందాం

విశాలాంధ్ర - ఆదోని : మతసమరస్యాలకు అతీతంగా బక్రీద్ పండుగను జరుపుకుందామని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పేర్కొన్నారు. గురువారం ఆదోని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు పీస్ (శాంతి) కమిటీ సమావేశం నిర్వహించారు. జూన్ 29వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దల మరియు అధికారాల ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మతసమరస్యాలకు అతీతంగా బక్రీద్ పండుగ నిర్వహించుకుందామని అన్నారు. సోదర భావాలతో మరియు ఐక్యతతో పండుగను నిర్వహించుకోవాలని మత పెద్దలకు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, పండుగ రోజు పటిష్టమైన భద్రతను నిర్వహించి ఎటువంటి అవాంఛనీయమైన జరగకుండా చూసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అదే విధంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగ నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని పలువురు పెద్దలు సబ్ కలెక్టర్ ను కోరగా స్పందించిన ఆయన అన్ని ఏర్పాట్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. పండగ రోజు శానిటేషన్ మరియు త్రాగునీరు ఇబ్బందులేకుండగా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. అనంతరం ఖతీబ్ జునైద్ హష్మీ వారు ప్రత్యేక ప్రార్థనలు చేసి మజీద్ పెద్దలు జిల్లా ఎస్పీ ను మరియు ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్‌కి శాలువా మరియు పూలమాల తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శాంత, ఆదోని డీఎస్పీ శివ నారాయణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి, తహశీల్దారు వెంకటలక్ష్మి, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - పత్తికొండ: మండలంలోని రాజుల మండగిరి

గ్రామానికి చెందిన పరమేష్, లీలావతి దంపతుల కుమారుడు నిఖిల్ కుమార్ నవోదయ పాఠశాలకు ఎంపిక అవ్వడం జరిగింది. నిఖిల్ కుమార్ స్థానిక ఆర్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐదవ తరగతి చదువుతూ పట్టణంలోని శ్రీ రమణ నవోదయ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకుని 2023- 24 విద్యా సంవత్సరానికి నవోదయ స్కూల్ కు ఎంపిక కావడం జరిగిందని డైరెక్టర్ ఎం.ప్రభాకర్ తెలిపారు. తమ కుమారుడు నవోదయ స్కూల్ కు ఎంపిక కావడం పట్ల తల్లి,దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

నకిలీ మందులను విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఎరువుల దుకాణాలలో నకిలీ విత్తనాలను, మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని సొసైటీ, ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి వరప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెల స్టాక్ రికార్డును వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలన్నారు.నకిలీ విత్తనాలను, ఎరువులను విక్రయించొద్దని అలా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువులను, మందులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలన్నారు. విక్రయించిన ప్రతి దానికి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు.

పోషకాల లోపంతో ఎర్రబారుతున్న పత్తిపంట

విశాలాంధ్ర-దేవనకొండ :పోషకాల లోపంతోనే పత్తి పంట ఎర్రబారిపోతుందని కృషివిజ్ఞాన కేంద్రం కోఆర్డినేట్స్ డాక్టర్. సుజాతమ్మ ,డిఆర్స్ ఎడిఏ వెంకటేశ్వర్లు ,ఎఓలు మదుమతి,శశిధర్ లు అన్నారు. గురువారం దేవనకొండ పరిసర ప్రాంతంలోని ప్రత్తి పంటలలో ఎర్ర తెగులు సోకిన పంటలను పరిశీలించారు. మే నెలలో వేసిన పంటలు అధిక ఉష్ణోగ్రత వల్ల భూమి నుండి పోషకాలు నత్రజని,భాస్వరం,పొటాషియం తీసుకోవడంలో ఆటంకం కలిగి ఆకులు ఎర్రగా మారుతున్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందకుండా పంటలను తీసివేయకుండా 19-19-19 లేదా 14-0-35 5 గ్రా. 1 ఒక లీటర్ నీటి కలుపుకొని మొక్కలు బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోని పంటను కాపాడుకోవాలని సుచించారు.ఎర్ర తెగులు నుండి పంటను కాపాడుకోవడానికి మరలా 5 రోజుల తర్వాత ఫార్ములేషన్ 4 లేదా 6, 5గ్రా,,1 లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.బోర్లు, బావులు కింద సాగు చేసిన పత్తి పంటలో వడలు తెగులు సోకిన్నట్లు ,దీని నివారణకు కాపు కాపర్ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు 1 ఒక లీటర్ నీటి కలుపుకొని మొక్కల మొదల దగ్గర వేసుకోవాలన్నారు.తగిన జాగ్రత్తలు పాటిస్తే పంటను కాపాడుకోవచ్చాన్నారు.ఎఈఓ లు యోగేంద్ర,రంగన్న,విఏఏ మల్లికార్జున,రంగాచారి ,రైతులు ఉన్నారు.

నారాయణ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఒలింపిక్ డే రన్ సందర్భంగా

ఒలంపిక్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థి విశ్వేస్ ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. స్కూల్ ఏజీఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు పోటీలలో రాణించిన విద్యార్థి ని పాటశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభ లో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జిల్లా స్థాయి లో జరిగిన 10-12 సంవత్సరాల 35 కేజీల విభాగంలో విస్వేష్ బంగారు పతకం సాధించారని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

కేజీబీవీల లో సీట్లు పెంచి బాలికల చదువును ప్రోత్సహించండి

విశాలాంధ్ర - మంత్రాలయం : నిత్యం వలసలతో,కరువుతో కొట్టుమిట్టాడుతున్న కర్నూలు జిల్లాలో ఉన్న కస్తూరిభా పాఠశాలల్లోలి ఉన్న అడ్మిషన్ల తో పాటు అదనంగా సీట్లు పెంచాలనిలి కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అందులో భాగంగా మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి తహశీల్దార్ చంద్రశేఖర్‌ని కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శులు షాభిర్ బాషా, థామస్‌లు మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లా కర్నూలు జిల్లానే అని,జిల్లాలో సామాజికంగా, ఆర్థికంగా,విద్యాపరంగా పూర్తిగా వెనుకబడిన వారు అమ్మాయిలను చదివించడం కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల చదువు మధ్యలోనే ఆపివేసి పెళ్లిళ్లు చేసేస్తున్నారని, బాలికల విద్యకోసం ఏర్పాటు చేసిన కస్తూరిభా పాఠశాలల్లో చదివేందుకు జిల్లాలో ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని,వారికి అడ్మిషన్లు ఇవ్వకపోతే బెంగుళూరు, ముంబాయి, గోవా, కేరళ,హైదరాబాద్,గుంటూరు లకు వలసలకు వారి తల్లిదండ్రులతో పాటు మహిళలను తీసుకెళుతున్నారని, అటువంటి వారిని గుర్తించి వారికి కస్తూరిభా పాఠశాలల్లో అడ్మిషన్లు ఇప్పిస్తే చదువుకొని సమాజానికి ఉపయోగపడతారని, బాలికల విద్య మరింత మెరుగుపరచడానికి మంచి అవకాశం ఉందని,ఇతర జిల్లాల మాదిరిగా కాకుండా కర్నూలు జిల్లాను ప్రత్యేకంగా చూసి కేజీబీవీ పాఠశాలల్లో అదనంగా ఒక్కో పాఠశాలకు 20 సీట్లు ఇవ్వాలని, అప్పుడే మరికొందరి మహిళలు చదువుకునే అవకాశం దొరుకుతుందని సీట్లు పెంచితే ఇక్కడి మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారని, జిల్లాలో ఆలూరు, ఆదోని,మంత్రాలయం, పత్తికొండ లాంటి ప్రాంతాల్లో అనేకమంది మహిళలు డ్రాపౌట్స్ ఉన్నారని, వారందరికి కేజీబీవీ లో చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో సీట్ల పెంపుదల కోసం ప్రజాప్రతినిధులు కూడా సీట్ల కోసం ఒత్తిడి తెస్తున్నారని వారు తెలిపారు.ఈ వినతిపత్రం అందచేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ రహిమాన్ బాషా, రవితేజ, వీరేష్, బలరాం, ఉరుకుందు, మోహన్, గణేష్ పాల్గొన్నారు.

బ్యూరో కర్నూలు : జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్లను పెంచాలని ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఎస్.ఎస్.ఏ.పి.డి వేణుగోపాల్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలో వెనుకబడిన జిల్లాలైనటువంటి కర్నూలు జిల్లాలో కూడా తీవ్రమైన కరువు కాటకాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కరువుని ఎదుర్కోలేకనే వందల మంది ప్రజలు ఇక్కడి నుంచి వేరే ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు.అలా వెళుతున్న సమయాల్లోన వారి పిల్లలకు రక్షణ కరువై పిల్లల చదువులను మధ్యలోనే ఆపివేసి వారితోపాటు వలసలకు తీసుకు వెళ్తూ ఉన్నారని దీంతో వందల మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థికి సీట్లు వచ్చేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .ఒకవేళ కే.జీ.బీ.వీ లలో సీట్లు పెంచకపోతే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను కలుపుకొని కలెక్టరేట్ ని కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటేష్ జి.మునిస్వామి నగర సహాయ కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ నగర నాయకులు ప్రసాద్ శేఖర్ పాల్గొన్నారు.

ఆదోని : నిత్యం వలసలతో,కరువుతో కొట్టుమిట్టాడుతున్న కర్నూలు జిల్లాలో ఉన్న కస్తూరిభా పాఠశాలల్లో అదనంగా సీట్లు పెంచాలనికోర ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు దస్తగిరి డిమాండ్ చేశారు. గురువారం ఆదోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి రెవెన్యూ అధికారికి కలి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివరాజ్, గోవర్ధన్, రవి, వీరేష్, క్రిష్ణ, పాల్గొన్నారు.

హొళగుంద : మండల కేంద్రంలోని హొళగుంద కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు సీట్లను పెంచి బాలిక విద్య అభివృద్ధికి తోడ్పడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్ అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దినోస్ కుమార్ ,ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కాకి గాదిలింగ, నాయకులు భీమేష్ ,,మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : జిల్లాలో ఉన్న కస్తూరిభా పాఠశాలల్లోలి ఉన్న అడ్మిషన్ల తో పాటు అదనంగా సీట్లు పెంచాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటి తహశీల్దార్‌ని కలిసి గురువారం వినతిపత్రం అందించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర , జిల్లా సమితి సభ్యులు ఖాదర్ ఏఐఎస్ఎఫ్ నాయకులు నరసిహంలు, సమీర్,రవి పాల్గొన్నారు.

పత్తికొండ: జిల్లావ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలలలో అదనపు సీట్లు పెంచాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకులు తహసిల్దార్ మనోజ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, గౌస్, నరేంద్ర, రవి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కోసిగి : కస్తూర్బా గాంధీ పాఠశాలలో సీట్ల సంఖ్య పెంచాలని కోరుతూ గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు విద్యార్థినులతో కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్.ఈరేష్ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో సీట్లు పెంచాలని జిల్లా కమిటీ పిలుపు ధర్నా చేయడం జరిగిందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ తిక్క స్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

కోడుమూరు :నిత్యం వలసలతో,కరువుతో కొట్టుమిట్టాడుతున్న కర్నూలు జిల్లాలోని కస్తూరిభా పాఠశాలల్లో అదనంగా సీట్లు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి రంగస్వామి డిమాండ్ కర్నూలు జిల్లాలో కస్తూరిబా పాఠశాలలో సీట్లు పెంచాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ జయ్యన్నను కలిసి వినతిపత్రం అందించారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వీరేష్,ఇంద్ర, సునీల్ తదితరులు పాల్గొన్నారు.